క్లుప్తంగా

పాదగయ క్షేత్రంలో మెరైన్ ఎస్పీ రవివర్మ పూజలు



మెరైన్ ఎస్పీ రవివర్మకు ప్రసాదాన్ని అందిస్తున్న ఈఓ

పిఠాపురం: స్థానిక పాదగయ పుణ్యక్షేత్రాన్ని బుధవారం మెరైన్ ఎస్పీ పి.రవివర్మ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలోని ఉమాకుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారు, రాజరాజేశ్వరీదేవి, దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం సహాయ కమిషనర్, ఈఓ కాట్నం జగన్మోహన్‌శ్రీనివాస్ శేషవస్త్రలు, ప్రసాదాలు అందించారు.

సైబర్ నేరాలపై అవగాహన



అమినాబాద్‌లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

కొత్తపల్లి: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సీఐ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని అమీనాబాద్ సెంటర్‌లో బధవారం రాత్రి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి వివరాలు అడిగితే చెప్పరాదన్నారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పనసపాడులో ఆక్రమణలపై విచారణ



విచారణ చేస్తున్న ఈఓపీఆర్డీ తదితరులు

సామర్లకోట: మండలంలోని పనసపాడు గ్రామంలో ఆక్రమణలు పెరిగిపోతున్నాయని, అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన శెట్టిబలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాయుడు మోజెస్‌బాబు ఫిర్యాదు మేరకు ఈఓపీఆర్డీ భైరవమూర్తి బుధవారం విచారణ ప్రారంభించారు. ఫిర్యాదుదారు రాయుడు మోజెస్‌బాబు గత నాలుగు నెలలుగా కలెక్టరుకు వరుసగా ఫిర్యాదులు చేయడంతో, కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ ప్రారంభమైంది. సర్వే నంబరు.233లో బండి బాట రోడ్డు మార్గం, ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని మోజెస్‌బాబు ఆరోపించారు. గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు శ్మశానాలు లేకపోవడంతో గాడేరు కాలువ గట్టుపై సమాధి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విచారణలో ఈఓపీఆర్డీతో పాటు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ మునలయ్య, పి.మణికుమార్ పాల్గొన్నారు.

వ్యక్తిపై చాకుతో దాడి

కొత్తపల్లి: అతి వేగంగా వెళ్లవద్దని చెప్పినందుకు ఓ వ్యక్తిపై మోటారు సైకిలిస్టు చాకుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే. పిఠాపురం మండలం బి.కొత్తూరుకు చెందిన సున్నంశెట్టి వీరాంజనేయులు మంగళవారం రాత్రి మోటార్ సైకిల్‌పై వేగంగా వెళుతున్నాడు. అదే గ్రామానికి చెందిన బేతాళ వెంకన్న కాస్త నెమ్మదిగా వెళ్లాలని మందలించాడు. దీంతో వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో వెంకన్నపై వీరాంజనేయులు చాకుతో దాడి చేశాడు. బాధితుడిని స్థానికులు చికిత్స కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా..వీరిద్దరూ ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:

అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439

న్యూ ఇయర్ సందడి

- మార్కెట్‌లో పండ్లు, బొకేలకు డిమాండ్
- ప్రతి వేడుకలో భాగమైన కేకులు
- అభిరుచులకు తగ్గట్టుగా తయారీ



విక్రయాలకు సిద్ధమైన కేకులు



కేకుల తయారీలో నిమగ్నమైన బేకరీ నిర్వాహకులు

పెద్దాపురం: నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ముందు నుంచే అన్ని వర్గాల ప్రజలు ముందస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వేడుకల్లో భాగంగా పండ్లు, పువ్వులకు మంచి డిమాండ్ ఏర్పడింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు రకరకాల డిజైన్లతో బొకేలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు కుటుంబపరంగా ఏదైనా వేడుకలకు రకరకాల పిండి వంటలు తయారు చేసుకునేవారు. ప్రస్తుతం ట్రెండ్ మారింది. ఏ వేడుక జరిగినా ఇప్పుడు కచ్చితంగా కేక్ ఉండాల్సిందే. ఇప్పుడు వివాహ వేడుకల్లోను వధూవరులతో కేక్ కట్ చేసే సంప్రదాయాన్ని వాడుకలోకి తెచ్చారు. వయసుతో నిమిత్తం లేకుండా, పెళ్లి రోజు వేడుకలకు కేక్ కట్ చేస్తున్నారు. దీంతో కేకుల తయారీదారులకు కొత్త తరహా కేకుల తయారీ సవాలుగా మారింది. అన్నింటికీ ఒకేలా కేక్ తయారు చేసే పద్ధతికి వారు స్వస్తి పలికారు. వివిధ ఆకారాల్లో సృజనాత్మకతకు పదును పెట్టి కేకులు తయారు చేస్తున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా ఇప్పుడు వివిధ రకాల ఆకృతులతో కేకులను తయారు చేసి విక్రయిస్తున్నారు. వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా వారికి కావాల్సిన ఆకృతుల్లో కేకులను బేకరీ నిర్వాహకులు తయారు చేసి ఇస్తున్నారు.

జోరుగా ఆర్డర్లు

ఈ ఏడాది డిసెంబర్ 31 మంగళవారం కావడంతో నెల రోజుల ముందు నుంచే ఆయా బేకరీలకు ఆర్డర్లు వచ్చాయి. నాన్ వెజ్ తినని వారి కోసం ఎగ్‌లెస్ కేకులనూ అందుబాటులోకి తెచ్చారు. కిలో రూ.250 నుంచి రూ.వెయ్యి వరకు కేకులను అందుబాటులో ఉంచినట్లు బేకరీ నిర్వాహకులు చెబుతున్నారు,

8 వేల కేజీల ఆర్డర్!

కేకులు ఇప్పుడు రుచిలోనూ మేటిగా మారాయి. వెనీలా, బటర్‌స్కాచ్, పైనాపిల్, కస్టర్డ్ ఆపిల్స్ తదితర ఫ్లేవర్లతో కేకులు వినియోగదారులను నోరూరిస్తున్నాయి. ఇప్పుడు ఎక్కువగా అందుబాటులో ఉన్న కూల్ కేకులు వినియోగదారులతో ఔరా అనిపిస్తున్నాయి. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని సామర్లకోట, పెద్దాపురం పట్టణాలతో పాటు, దివిలి, కాండ్రకోట, వేట్లపాలెం, మాధవపట్నం, ఉండూరు, అచ్చంపేట తదితర గ్రామాల్లోని బేకరీల్లో సుమారు ఎనిమిది వేల కేజీల వరకు కేకుల ఆర్డర్లు అందినట్లు బేకరీల నిర్వాహకులు వెల్లడించారు.

ట్రెండ్ మారింది



ప్రతి వేడుకల్లో ఇప్పుడు కేక్ కట్ చేయడం ట్రెండ్‌గా మారింది. గతంతో పోలిస్తే ప్రజల అభిరుచులు మారాయి. వారి ఇష్టానికి తగ్గట్టుగా, వివిధ మోడళ్లలో కేకులను తయారు చేసి ఇస్తున్నాం. ఇప్పటికే సుమారు 300 కేకుల ఆర్డర్లు వచ్చాయి. ఎగ్‌లెస్ ఆర్డర్లు తక్కువగా ఉన్నాయి. ఇంకా ఆర్డర్స్ పెరిగినా, కేకుల తయారీకి సిద్ధంగా ఉన్నాం.

– కె.పరమేశ్వర జయరాజ్, బేకరీ నిర్వాహకుడు, దివిలి, పెద్దాపురం మండలం

ఆకట్టుకున్న వరి కుచ్చు



వరి కంకులతో తయారు చేసిన కుచ్చు

సామర్లకోట: వరి కంకులతో తయారు చేసిన వరి కుచ్చు ఆకట్టుకుటోంది. గతంలో ధాన్యం పండిన వెంటనే రైతులు తమ ఇళ్ల వద్ద పిచ్చుకలు, ఇతర పక్షుల కోసం వరి కుచ్చులు తయారు చేసేవారు. ఈ కుచ్చులను తయారు చేయడానికి ఒక రోజు పట్టడం, పిచ్చుకలు తగ్గిపోవడంతో వీటిని తయారు చేసే వారి సంఖ్య తగ్గిపోయింది. మండలంలోని వీకే రాయపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తలారి దొరబాబు తన పొలంలో పండిన వరి పంట కంకులతో వరి కుచ్చు తయారు చేశారు. సుమారు వెయ్యి వరి కంకులతో కుచ్చు తయారు చేయడానికి పది గంటల సమయం పట్టిందని తెలిపారు. ఈ వరి కుచ్చును పలువురు రైతులను ఆకట్టుకుంది.

ఆదర్శ నేత వాజ్‌పేయి



పిఠాపురంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గొల్లప్రోలులో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు



సామర్లకోటలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సామర్లకోట: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శనేతగా, అజాత శత్రువుగా మన్ననలు పొందారని బీజేపీ నాయకుడు గొరకపూడి చిన్నయ్యదొర అన్నారు. వాజ్‌పేయి శత జయంతి వేడుకల సందర్భంగా స్థానిక సంపెంగతోటలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ నాయకులు కాటంరెడ్డి ఏడుకొండలు, ఏలేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు,

వాజ్‌పేయి జయంతి వేడుకలు

కొత్తపల్లి: భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి ఆదర్శప్రాయుడు అని పలువురు వక్తలు అన్నారు. నియోజకవర్గంలో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కొత్తపల్లిలో రాష్ట్ర వీవర్స్ సెల్ కో కన్వినర్ రవణ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు పొందిన వ్యక్తిగా వాజ్‌పేయి కీర్తి గడించారన్నారు. ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పిఠాపురం మండలం కందరాడలో భారతీయ జనతా పార్టీ రూరల్ అధ్యక్షుడు పిల్లా ముత్యాలరావు ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు దాట్ల వెంకట సూర్యనారాచణరాజు, గండి కొండలరావు, వాసంశెట్టి శ్రీవివాస్, బుర్రి మురళీధర్‌రావు, తోట ఏడుకొండలు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గొల్లప్రోలులో బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మలిరెడ్డి నారాయణరావు, పడాల శ్రీను, కర్రి సత్యనారాయణ, బుర్రా సీతా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల



ఆవాల లక్ష్మీనారాయణ

సామర్లకోట: రాష్ట్రంలో ప్రజా సమస్యలపై చేసే పోరాటాలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కాలరాసిందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ఫించన్ల పెంపు మినహా, ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఫించనుదారులకు అన్యాయం జరిగే విధంగా సర్వే పేరుతో ఫించన్ల తొలగింపు చేపట్టారని ఆరోపించారు. ఐదేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచేది లేదని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అప్పుడే చార్జీల బాదుడు ప్రారంభించారన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై ఈ నెల 27న పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో పార్టీ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో సామర్లకోట సబ్ స్టేషన్ వద్ద పోరుబాట కార్యక్రమం జరుగుతుందన్నారు. బాధిత ప్రజలు, వారికి అండగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి,, విద్యుత్ చార్జీలు తగ్గించేలా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఉచిత బస్సు మాటే లేదన్నారు. మహిళలందరికీ నెలకు రూ.1,500 ఆర్థికసాయం, నిరుద్యోగ భృతి ఊసే లేదని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం అందక, సాగు కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై పోరాడాల్సిన సమయం వచ్చిందని, ప్రతి ఒక్కరూ పార్టీలతో సంబంధం లేకుండా నడుం బిగించాలని కోరారు.

అపూర్వ కలయిక



గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

బోట్‌క్లబ్: నగరంలోని గంజాంవారి వీధిలో ఉన్న నెహ్రూ కాన్వెంట్ యూపీ స్కూల్ 1988–89 ఏడో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఆనందోత్సాహాలతో సాగింది. స్థానిక తిలక్‌వీధిలోని వెండి, బంగారం, డైమండ్స్ వర్తక సంఘం కల్యాణ మండపంలో జరిగిన ఈ అపూర్వ కలయికలో పాత స్నేహితులు తమ మధుర జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు సాయిరామ్, మురళీ, రమణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫణి భాస్కర్ వ్యాఖ్యతగా ఆలరించారు. అలనాడు పాఠాలు చెప్పిన గురువులు బాల, తులసి, సత్యవేణి, సుబ్బలక్ష్మిని సత్కరించారు. నాయకమ్మ, శశికళ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కుల వివక్ష రూపుమాపాలి

బోట్‌క్లబ్: దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న కుల వివక్షను రూపుమాపాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కుల రక్కసిని ప్రేరేపించే మనుధర్మ శాస్త్రాన్ని అంబేడ్కర్ వ్యతిరేకించి దగ్ధం చేశారన్నారు. ఈ నేపథ్యంలో మను ధర్మశాస్త్ర దగ్ధ దినోత్సవాన్ని బుధవారం సామాజిక న్యాయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షురాలు భానుమతి, మాట్లాడుతూ, మనుధర్మ శాస్త్రం అట్టడుగు వర్గాల వారిని మరింత దిగజార్చే విధంగా ఉందన్నారు. దీనిని ఆనాడే అంబేడ్కర్ వ్యతిరేకించి దగ్ధం చేశారన్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మనుధర్మ శాస్త్రం ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, సిద్ధాంపు కొండబాబు పాల్గొన్నారు.

మూడు నెలలు అవుట్ ఆఫ్ ఆర్డర్



సామర్లకోట బళ్ల మార్కెట్‌లో మూతపడిన ఏటీఎం

సామర్లకోట: పట్టణంలోని బళ్ల మార్కెట్ సెంటర్‌లో ఉన్న స్టేట్ బ్యాంకు ఏటీఎం మూడు నెలలుగా మూతపడి ఉండటంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. స్టేట్ బ్యాంకులో రూ.20 వేల లోపు లావాదేవీలు నిలిపివేయడంతో, ప్రతి ఒక్కరూ ఏటీఎంలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్‌పై ఆధారపడ్డారు. ఎస్‌బీఐ వినియోగదారులు ఎక్కువగా ఉండడంతో ఈ ఏటీఎంలే ఎక్కువగా అందుబాటులో ఉన్నాయి. దాంతో బళ్ల మార్కెట్‌లో ఉన్న ఎంటీఎం పాత సామర్లకోట ప్రజలతో పాటు, అల్లంవారి వీధి, సీతాఫలదొడ్డి, భీమవరపుపేట, చిన్నవీధి, బళ్ల మార్కెట్ ప్రాంత ప్రజలు నిత్యం వీనిని వినియోగించేవారు. దాంతో ఈ ఎంటీఎం వద్ద జనం బారులు తీరేవారు. గత మూడు నెలలుగా ఈ ఏటీఎం మూతపడి ఉండటంతో ఖతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. క్రిస్మస్‌తో పాటు, నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతికి అందుబాటులో ఉన్న ఏటీఎం నుంచి నగదు తీసుకునే అవకాశం లేకుండా పోయిందని విశ్రాంత ఉద్యోగి ఆర్‌డీవీ ప్రసాద్, వ్యాపారస్తుడు కాళ్ల లక్ష్మీ నారాయణ, రైతు సానిపిని హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పిఠాపురం రోడ్డులోని ఎస్‌బీఐ బ్రాంచి వద్ద మూతపడిన ఏటీఎంను ఇటీవల నూతన మెషీన్ ఏర్పాటు చేయడంతో, అక్కడకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. బ్యాంకు అధికారులు వెంటనే స్పందించి, మూతపడిన ఎంటీఎంను వినియోగంలోకి తెచ్చేలా చూడాలన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

క్రీస్తును ఆరాధించడమే నిజమైన క్రిస్మస్



దివిలి క్రిస్మస్ ఆరాధనలో ప్రసంగిస్తున్న పాస్టర్ నంగిన సత్యానందం



కొండెవరం శివారు కాశివారిపాకలు చర్చిలో చిన్నారుల నృత్య ప్రదర్శన



సామర్లకోట స్టేషన్ సెంటర్‌లో చేస్తున్న నృత్యాలు



ఉప్పాడలో ఆకట్టుకున్న వేషధారణలు

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు

పెద్దాపురం: ప్రతి విశ్వాసి క్రీస్తును ఆరాధించడమే అసలైన క్రిస్మస్ అని క్రీస్తు శాంతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకుడు నంగిన సత్యానందం, క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్(సీజీఎం) వ్యవస్థాపకుడు నంగిన శామ్యూల్ సుదీప్ అన్నారు. క్రిస్మస్ ఆరాధనల్లో భాగంగా బుధవారం మండలంలోని దివిలి, చదలాడ, తిరుపతి, కాండ్రకోట, పిఠాపురం మండలం విరవ గ్రామాల్లోని క్రీస్తు శాంతి ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ, క్రిస్మస్ అంటే కేవలం వేషధారణ సంబరం కాదని, అసలైన క్రీస్తును ఆరాధించడమేనన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ తాత వేషధారణలో చిన్నారులను అలరిస్తూ, క్రైస్తవ గీతాలు ఆలపించారు. భారీ కేక్‌ను కట్ చేసి, క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. వేకువజామున సండే స్కూల్ విద్యార్థులు గ్రామగ్రామాన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత, మేరీ, విశాల, ఆయా గ్రామాల విశ్వాసులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. నియోజకవర్గంలోని కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురం మండలాల్లో సుమారు 300లకు పైగా చర్చిలు ఉన్నాయి. అన్ని చర్చిల్లోనూ క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పిల్లలు వేసిన పలు వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. కొత్తపల్లి మండలంలోని ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, కొత్తపల్లి, వాకతిప్ప, యండపల్లి, కుతుకుడుమిలి తదితర గ్రామాల్లోని ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు, నాటికలు తదితర సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

చర్చిల్లో క్రిస్మస్ సందడి

సామర్లకోట: క్రిస్మస్ సందర్భంగా పట్టణ, మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిల్లో బుధవారం సందడి నెలకొంది దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ప్రపంచాన్ని రక్షించాలని ఆయా చర్చిల పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో పాస్టర్ బి.కిరణ్‌కుమార్ ప్రార్థన చేశారు. ఏపీఈపీడీసీఎల్ విశ్రాంత సీజీఎం పిట్టా ప్రభాకర్, స్టేట్ బ్యాంక్ విశ్రాంత మేనేజరు డీజీ రాజేశ్వరరావు, పాస్టర్ కిరణ్‌కుమార్ పేదలకు వస్త్రదానం చేశారు. కౌన్సిలర్, చర్చి ప్రతినిధి పిట్టా సత్యనారాయణ ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పట్టణంలోని చర్చిలోని క్రైస్తవులకు కులమతాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు. సెంటినరీ బాప్టిస్టు చర్చి, అగస్థాన లూథరన్ చర్చి, షాలెమ్ బాపిస్టు చర్చి, ఆర్‌సీఎం చర్చిలతో పాటు, అన్ని చర్చిలు కిక్కిరిశాయి. స్థానిక సంత మార్కెట్‌లో ఉన్న సెంటినరీ చర్చిలో పాస్టర్ కిరణ్‌బాబు, ఎండీవీ ప్రసాద్, సల్లూరి కల్యాణ్ ఆధ్వర్యంలో, అగస్థాన లూథరన్ చర్చిలో పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, కౌన్సిలర్లు రెడ్డి లోవకుమారి, పాలిక కుసుమచంటి, నేతల హరిబాబు, కానేటి రాజేశ్వరి, స్వయంభారపు వీరభద్రరావు, సేపెని సురేష్, పాగా సురేష్, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యూత్ ఆధ్వర్యంలో..

హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన బైబిల్ మిషన్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్ సెంటర్‌లో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పోలీసు రింగ్ సెంటర్‌లో క్రిస్మస్ పాటలతో యువకులు నృత్యాలు ప్రదర్శించారు. హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ అంటూ నినాదాలు చేశారు.



చిన్నారులతో కేక్ కట్ చేస్తున్న దైవజనులు



సామర్లకోట ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో పేదలకు వస్త్రదానం చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు



సామర్లకోట చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలు

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686